క్లుప్తంగా

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

టెక్కలి రూరల్: విక్రంపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొట్టింది. ఈ ఘటన క్లీనర్, డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. లారీ ముందు భాగం నుజ్జయింది.

విద్యార్థినికి సన్మానం



మధుశ్రీని సన్మానిస్తున్న దృశ్యం

సారవకోట: బుడితి జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో 593 మార్కులు సాధించిన మాసవరపు మధుశ్రీని హిందూ ధర్మ పరిషత్ సభ్యులు బుధవారం బుడితిలో సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు.

పైపులైన్‌కు మరమ్మతులు



మరమ్మతులు పరిశీలిస్తున్న ఈవో, సర్పంచ్

నరసన్నపేట: మేజర్ పంచాయతీ నరసన్నపేటకు మంచినీరు అందించే పైపులైన్ దేవాది వద్ద బుధవారం పాడైంది. దీనిని వెంటనే గుర్తించి మరమ్మతులు ప్రారంభించామని పంచాయతీ ఈవో చిన్నారావు తెలిపారు. పనులు జరుగుతున్న కారణంగా గురువారం నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు గమనించాలని కోరారు. శుక్రవారం ఉదయానికి నీరు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

శరవేగంగా పీహెచ్‌సీ నిర్మాణ పనులు



నిర్మాణంలో ఉన్న పీహెచ్‌సీ భవనాలు

టెక్కలి రూరల్: లింగాలవలస గ్రామంలోని పీహెచ్‌సీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దశబ్దాల కాలంగా తమ గ్రామానికి పీహెచ్‌సీ కావాలని ప్రజలు కోరుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది. పీహెచ్‌సీని మంజూరు చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండలంలోని 27 పంచాయతీలకు ఒక్కటే ఉండటంతో గిరిజన గ్రామ ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు రూ. 1.30 కోట్లతో లింగాలవలస గ్రామం వద్ద పీహెచ్‌సీ నిర్మాణం చేపడుతున్నారు. ప్రస్తుతం ఒక ప్రభుత్వ కార్యాలయంలో తాత్కాలికంగా పీహెచ్‌సీని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు.

మద్యం రవాణాపై ప్రత్యేక నిఘా

పొందూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ గంగాధరం అన్నారు. పొందూరు ఎస్‌ఈబీ స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం దుకాణాల సమీపంలో, అనుమానాస్పదంగా ఉన్నచోట్ల ముమ్మరంగా తనిఖీలు చేయాలని సూచించారు.

అమ్మఒడి చల్లగా..!



శ్రీకాకుళంలోని హయాతినగరంలో ధర్మాన ప్రసాదరావు బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా జగనన్న అమ్మఒడి పోస్టర్‌తో ఓ చిన్నారి



అమ్మఒడి పథకంతో ఆనందంగా చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

- పేదల చదువుకు ఆసరాగా జగనన్న అమ్మఒడి పథకం
- ఏటా విద్యార్థుల తల్లుల ఖాతాకు నిధులు జమ
- జిల్లాలో 8,65,452 మంది లబ్ధిదారులకు రూ.1298.81 కోట్ల లబ్ధి

అభివృద్ధి పథం సంక్షేమ రథం

సంవత్సరం	లబ్ధిదారుల సంఖ్య	జమ చేసిన మొత్తం
2019-20	2,39,902 (38 మండలాలు)	రూ.359.85 కోట్లు
2020-21	2,39,692 (38 మండలాలలు)	రూ.359.54 కోట్లు
2021-22	1,95,358 (30 మండలాలు)	రూ.293.37 కోట్లు
2022-23	1,90,500 30 (మండలాలు)	రూ. 285.75 కోట్లు

కొత్తూరు: చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే మహోన్నత ఆశయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పథకానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేశారు. 2020 జనవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద పిల్లలు, డ్రాపౌట్స్ పాఠశాలల్లో చేరి చదువుల కల సాకారం చేసుకున్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం వర్తింపజేశారు. బడికి, కళాశాలలకు పిల్లలను పంపించిన తల్లుల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఏడాదికి రూ.15 వేలు చొప్పున జమ చేశారు. జిల్లాలో నాలుగు విడతల్లో 8,65,452 మంది పిల్లల తల్లుల ఖాతాలకు రూ. 1298.81 కోట్లు జమ చేసి ఆసరాగా నిలిచారు. ఈ పథకం ద్వారా బడుల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగినట్లు ఉపాధ్యాయులు, అధికారులు చెబుతున్నారు.

చదువుకు సాయం..



నాకు ఇద్దరు పిల్లలు. మూడో తరగతి చదువుతున్న కుమార్తె నవ్యశ్రీకి అమ్మ ఒడి పథకం వర్తించడంతో చదువుకు అవసరమైన పుస్తకాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేస్తున్నాను.

– చింతాడ లక్ష్మి, విద్యార్థిని తల్లి, గులివిందలపేట, కొత్తూరు మండలం

భారం తప్పింది..



ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు చెల్లించే స్థోమత లేని వారికి జగనన్న అమ్మఒడి పథకం ఆసరాగా నిలుస్తోంది. నా చిన్నకుమారుడు గణ చంద్రశేఖర్‌నాయుడుకు పథకం వర్తించడంతో ఆర్థిక భారం తప్పింది.

– పి.వనతి, అమ్మఒడి లబ్ధిదారు, కొత్తూరు

ఆనందంగా ఉంది..



చదువులు భారంగా మారిన పరిస్థితిలో జగనన్న అమ్మఒడి పథకం నా పిల్లలకు వర్తించడం ఆనందంగా ఉంది. చదువుకు అవసరమైన వస్తువులు కొనడానికి, ఇతర అవసరాలకు ఈ సాయం పనికొస్తోంది.

– సేపాన నీలవేణి, అమ్మఒడి లబ్ధిదారు, కొత్తూరు

విజయదుందుభి మోగిస్తాం



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్, పరిశీలకుడు వెంకటరెడ్డి

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం
- పోలింగ్‌కు సమాయత్తం సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్
- హాజరైన టెక్కలి నియోజకవర్గ పరిశీలకుడు వెంకటరెడ్డి



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

టెక్కలి: కీలకమైన టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతామని కార్యకర్తలంతా ప్రతిజ్ఞ చేశారు. వైఎస్సార్‌సీపీ విజయం కోసం త్యాగాలు చేస్తున్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. దీంతో పార్టీ శ్రేణుల్లో నూతనుత్తేజం నెలకుంది పార్టీ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా టెక్కలిలో నియోజకవర్గస్థాయి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో పోలింగ్‌కు సమాయత్తం కోసం ముందస్తు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ విజయం కోసం సైనికుల్లా పనిచేస్తామని కార్యకర్తలంతా ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, టెక్కలి సర్పంచ్ జి.సుజాత, పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు సత్తారు సత్యం, కె.జగన్నాయకులు, జెడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి, దుబ్బ వెంకటరావు, టెక్కలి వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, ఎన్.సత్యరాజ్, కె.సతీష్, టి.ఫాల్గుణరావు, జేసీఎస్ ఇన్‌చార్జిలు ఎస్.మోహన్, ఎం.భాస్కర్‌రెడ్డి, నాయకులు పి.హేమలత, చింతాడ గణపతి, రోణంకి ఉమా మల్లయ్య, బోయిన నాగేశ్వరరావు, కె.ధర్మారావు, అన్నెపు రామారావు, కవిటి రామరాజు, హెచ్.హేమసుందర్‌రాజు, ఎస్.రామిరెడ్డి, ఎం.అప్పారావు, రవికుమార్‌గాంధీ, ఎస్.భీమారావు, వై.మన్మథరావు, పి.రామకృష్ణ, జి.వి.రెడ్డి మాస్టారు, పి.చంటి, బి.తులసీరావు, డి.రామకృష్ణ, ఎస్.సాబతో, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గృహ సారథులు పాల్గొన్నారు.

పెద్ద మనసుతో పనిచేయండి



వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలంతా పెద్ద మనసుతో పని చేయాలి. ఇప్పటికే టీడీపీ నాయకులకు ఓటమి ఖరారైంది. దీన్ని కప్పి పుచ్చుకోవడానికి టీడీపీ వారికే మళ్లీ కండువాలు వేసి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. మరో పది రోజులు శ్రమిస్తే ఆ తరువాత ప్రతీ కార్యకర్త ధైర్యంగా తిరగొచ్చు. ప్రతీ కుటుంబం వద్దకు వెళ్లి మనం అందజేసిన సంక్షమాన్ని వివరించండి. చంద్రబాబు మాయమాటలు నమ్మవద్దని చెప్పండి. విజయానికి దగ్గరలో ఉన్నాం.

–పేరాడ తిలక్, ఎంపీ అభ్యర్థి

జగనన్న నమ్మకాన్ని నిలబెడదాం



గత ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో మన పార్టీ ఓటమి చెందినప్పటికీ ఎంతో మంచి మనసుతో ఈ ప్రాంతం అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలను సీఎం జగన్ కేటాయించారు. మూలపేట పోర్టుతో టెక్కలి రూపురేఖలు మారనున్నాయి. టెక్కలిలో వైఎస్సార్‌సీపీ విజయాన్ని జగన్‌కు కానుకగా ఇవ్వాలి. ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటాం. కొద్ది రోజులు ఓర్పుతో పనిచేస్తే విజయం మనదే. కొత్త మేనిఫెస్టోపై విస్తృతంగా ప్రచారం చేయాలి. పోలింగ్ రోజున ప్రారంభం నుంచి చివరి వరకు అన్ని కేంద్రంలో ఓర్పుతో పనిచేయాలి.

–దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి, టెక్కలి

అచ్చెన్నాయుడు పార్టీలో చేరుతామన్నా ఒప్పుకోం



ఇప్పుడు పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటాం. ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాక్ష్యాత్ టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడే వైఎస్సార్‌సీపీలో చేరుతామన్నా ఒప్పుకునేది లేదు. విశ్వసనీయతకు మారుపేరు సీఎం జగన్. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలి. టీడీపీ మేనిఫెస్టోపై ప్రజలకు నమ్మకం లేదు.

–కాయల వెంకటరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు, టెక్కలి

కార్మికులకు మేలు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం

- ఊరూరా మే డే వేడుకలు

నరసన్నపేట: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్మికులకు అన్నివిధాల లబ్ధి చేకూరిందని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. నరసన్నపేటలోని జట్టు కళాసీ యూనియన్, తాపీ మేస్త్రీలు, ద్విచక్ర వాహన మెకానిక్స్ యూనియన్ కార్యాలయాల వద్ద బుధవారం నిర్వహించిన 'మే డే' వేడుకలో ప్రసంగించారు. కార్మికులందరూ వైఎస్సార్‌సీపీకి అండగా ఉండాలని కోరారు. తాపీ మేస్త్రీ, మినీ ట్రక్కుల యూనియన్ కార్యాలయాల వద్ద కూడా కార్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. సీఐటీయూ ప్రతినిధులు సురేష్‌బాబు, చలపతి పాల్గొన్నారు.

ఐకమత్యంతో హక్కుల సాధన

టెక్కలి: కార్మికులంతా ఐకమత్యంతో హక్కులు సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎ.షణ్ముఖరావు అన్నారు. కార్మిక దినోత్సవాన్ని టెక్కలిలో వివిధ రంగాల కార్మికులతో కలిసి జరుపుకున్నారు. ప్రతినిధులు కె.ఎల్లయ్య, కుప్పిలి కామేశ్వరరావు, బి.వాసు, సత్యమూర్తి, బి.అప్పన్న, ఉత్తర, ధర్మరాజు, లక్ష్మీనారాయణ ఉన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన ఉండాలి

కార్మికుల సంక్షేమం కోసం రూపకల్పన చేసిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజ చక్రవర్తి మల్ల సూచించారు. కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక సీఐటీయూ కార్యాలయంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్మికశాఖాధికారి ఆర్.రాధాకుమారి, ఎస్ఐ లక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, సీఐటీయూ నాయకులు ఎన్.షణ్ముఖరావు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు కృషి

పోలాకి: కార్మికుల హక్కుల సాధనకు శ్రామిక వర్గాలు ఐక్యంగా కృషి చేయాలని సీఐటీయూ మండల కమిటీ కన్వీనర్ కాల నర్సింహ అన్నారు. మేడే సందర్భంగా పోలాకి ఆటో యూనియన్ వద్ద కార్మిక జెండాను ఆవిష్కరించారు.



టెక్కలిలో ర్యాలీ చేస్తున్న సీఐటీయూ నాయకులు



టెక్కలి: మాట్లాడుతున్న జడ్జి తేజ చక్రవర్తి మల్ల



నరసన్నపేట: టూ వీలర్స్ యూనియన్ కార్యాలయంలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య



నరసన్నపేట: తాపీమేస్త్రీల కార్యాలయం వద్ద మాట్లాడుతున్న సురేష్‌బాబు



పోలాకి: నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

ముగిసిన గ్రామదేవత ఉత్సవాలు

హిరమండలం: సుబలయ గ్రామంలో గత పది రోజులుగా జరుగుతున్న గ్రామదేవత నీలామణి అమ్మవారి 8వ వార్షికోత్సవ ఉత్సవాలు (పెద్ద పండగ) బుధవారంతో ముగిశాయి. ఈ పండగలు ప్రారంభం రోజున గ్రామ దేవతకు గ్రామంలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు గ్రామ దేవతను దేవరబుట్టలో కొలువుదీరారు. ఘటాలతో మహిళలు ఊరంతా మేళతాలతో ఊరేగించి అమ్మవారిని ఆలయానికి సాగనంపారు. ఆలయలంలో ముగ్గురాటలతో చల్లదనం చేసి, మొక్కులు తీర్చుకున్నారు. పెద్దపండగ ముగింపు సందర్భంగా బంధువులు, స్నేహితులతో గ్రామం జనసంద్రంగా మారింది.



ఘటాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

మంచి చేసే ప్రభుత్వానికి అండగా నిలవండి

నరసన్నపేట: పేదలందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేలు చేశారని.. ఈ ఎన్నికల్లో ఆయనకు అండగా నిలవాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని సుందరాపురం, తెలగవలస, రెల్లివలస, పారశిల్లి గ్రామాల్లో బుధవారం పర్యటించి.. ఉపాధి వేతనదారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన 58 నెలల్లో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పతకాలు వర్తింపచేయడం జరిగిందని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే అందరికీ మేలు జరుగుతోందన్నారు. అధికార దాహంతో ఉన్న చంద్రబాబు ఆడుతున్న యామమాటలు, బూటకపు హామీలను నమ్మవద్దని కోరారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు.

ప్రచార పర్వం

జోరుగా శ్రావణి, గీష్మ ప్రచారం



నరసన్నపేట: ఇంటింటా ప్రచారం చేస్తున్న శ్రావణి, గ్రీష్మలు

నరసన్నపేట: ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వై అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కోడళ్లు శ్రావణి, గీష్మలు కోరారు. పార్టీ అభ్యర్థుల తరఫున వీరిద్దరూ జోరుగా ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్నారు. ఇందులో భాగంగా మేజరు పంచాయతీ పరిధి సత్యవరంలో బుధవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. నరసన్నపేటలో ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్ గెలిస్తే వైఎస్ జగన్‌మోహనరెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారన్నారు. సీఎంగా జగన్ అయితే పేదలందరికీ మేలు జరుగుతోందని చెప్పారు. అలాగే ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌కు కూడా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు స్థానికంగా ఉన్న పాదాలమ్మ తల్లికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, పొందర కార్పొరేషన్ చైర్‌పర్సన్ హైమావతి, సుడా చైర్‌పర్సన్ కోరాడ ఆశాలత, వార్డు సభ్యులు ఇప్పిలి నీలం, సీర లక్ష్మీనారాయణ, పార్టీ నాయకుడు యగళ్ల చిన్నప్పలనాయుడు ఉన్నారు.



టెక్కలి: నరసింగపల్లిలో ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

దువ్వాడకు అపూర్వ ఆదరణ

టెక్కలి: మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి అపూర్వ ఆదరణ లభించింది. నరసింగపల్లి, ముఖలింగాపురం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. మోసకారి టీడీపీ మాయలో పడొద్దని విజ్ఞప్తి చేశారు. గిరిజన గ్రామాలను నిర్లక్ష్యం చేసిన టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడుకు ఈ ప్రాంతంలో ప్రచారం చేసే అర్హత లేదన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్‌లు ఆర్.జయమోహన్, బి.రాకేష్, ఎంపీటీసీ సభ్యుడు ఆర్.బృందావతి, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, నాయకులు ఎం.భాస్కర్, పి.వీరవసంత్, మధు, కె.చిన్నారావు, కె.జగన్, ఆర్.శాంతారావు, గండేటి బుడ్డు, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు ధవళ కృష్ణ, టి.ఆదినారాయణరెడ్డి, బి.రామకృష్ణ, బి.తులసీరావు, ఆర్.మురళీరెడ్డి, ఆనంద్, ఎస్.సాబతో, బి.డిల్లేశ్వర్రావు, డి.కుశుడు, చంద్రరావు, తుపాస్‌రావు, బి.విశ్వనాథం, డి.శ్రీను, బి.రాజేష్ ఉన్నారు.



నరసన్నపేట: మాట్లాడుతున్న కృష్ణచైతన్య



కోటబొమ్మాళి : పాకివలసలో ప్రచారం చేస్తున్న నాయకులు

చంద్రబాబువి దొంగ హామీలు

కోటబొమ్మాళి: ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు ఇస్తున్న దొంగహామీలను నమ్మవద్దని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో జరిగిన మంచిని చూసి ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, పార్టీ మండల కన్వీనర్ నూక సత్యరాజు తదితరులు చీపుర్లపాడు, పాకివలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలందరికీ మంచి జరుగుతోందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, పార్టీ నాయకులు అన్నెపు రామారావు, రోణంకి మల్లయ్య, పేడాడ వెంకటరావు, బొడ్డు అప్పన్న, దండాసి సింహాచలం, స్థానిక సర్పంచ్‌లు నేతింటి అప్పలస్వామి, కోతి చిన్నారావు ఉన్నారు.

జననేతకు జనమే రక్షణ

పోలాకి: జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో జనమే రక్షణగా నిలవాలని వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. సుసరాం, చెల్లాయివలస గ్రామాల్లో ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలను బట్టి జగన్‌ను భౌతికంగా లేకుండా చేయాలనే కుట్రలు చేస్తున్నట్టు అర్థమౌతుందని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలవలేని వారు మాత్రమే ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తారని దుయ్యబట్టారు. జగన్ మ్యానిఫెస్టోను జనం బలంగా విశ్వసిస్తున్నారన్న నిజం తెలిసి కూడా కూటమినేతలు మేకపోతు గాంభీర్యంతో ఉన్నారని చెప్పారు. ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండల సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, వైస్ ఎంపీపీ కోట అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, నాయకులు రెంటికోట త్రినాథరావు, చింతు రాఘవరావు ఉన్నారు.



పోలాకి: సుసరాంలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి: కృష్ణదాస్

సారవకోట: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ కోరారు. మాహశింగి, గొల్లపేట, రేగులపాడు, బొంతు, సవరబొంతు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశార. పార్టీ నాయకులు ధర్మాన రామలింగంనాయుడు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, బాబూరావు, షణ్ముఖరావు, నాయకులు రంజిత్, బూర్లె మోహనరావు, పోలాకి కేశవరావు, బొంగు కొండయ్య, నిక్కు రాజశేఖర్, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్ ఉన్నారు.



సారవకోట: మహాశింగి ఎన్నికల ప్రచారంలో కృష్ణదాస్

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పాలన

నందిగాం: వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎంపీపీ ఎస్.శ్రీరామ్మూర్తి అన్నారు. నందిగాంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు టి.ఫాల్గుణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జయరాం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె.బాలకృష్ణ, నాయకులు వై.చక్రవర్తి, ఎ.విష్ణు, పి.మోహన్‌రావు, ఎ.లోకనాథం, ఎ.శ్రీనివాసరావు, ఎ.సీతారాం, కె.మోహన్‌రావు, పి.ప్రభాకరరావు ఉన్నారు.



నందిగాం: ప్రచారం చేస్తున్న నాయకులు

క్లుప్తంగా

ముమ్మరంగా శ్రీదేవి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న సీదిరి శ్రీదేవి

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డు పరిధిలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. 20వ వార్డు ప్రజలు, జీడి కార్మికులు ఆమెకు జననీరాజనం పట్టారు. స్థానిక మంకినమ్మ ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. వార్డులో అభివృద్ధి పనులు చేసిన సీదిరి అప్పలరాజుకు ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆమెతో పాటు వార్డు కౌన్సిలర్ అంబటి మాధురి, కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్, కౌన్సిలర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోర చంద్రకళా రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షురాలు రోణంకి శాంతికుమారి, వార్డు ఇన్‌చార్జి అంబటి ఆనందరావు తదితరలు పాల్గొన్నారు.

‘ఫ్యాన్ గుర్తుపై ఓటేద్దాం’



బెల్లుపడలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కంచిలి: మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు కోరారు. మండలంలోని బెల్లుపడ, ఎక్కల పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. బెల్లుపడ, బిన్నళ, బిన్నళకొత్తూరు, ఎక్కల, అర్జునాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, సర్పంచ్‌లు అయిధం జయరాం, రంగాల గాయత్రి, జాడుపూడి ఎంపీటీసీ సభ్యురాలు జామి జయ, మెండ ప్రకాశ్, దాలిబంధు, దుర్గాసి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

‘గెలుపులో భాగస్వాములు కావాలి’



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ మేరకు మున్సిపాలిటీలోని 9, 10, 23 వార్డులకు చెందిన గృహ సారథులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన మేలును వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, వార్డు కౌన్సిలర్లు బచ్చు జగన్, పి.తేజేశ్వరరావు, గువ్వాడ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

పలాస: సమాజంలో వస్తున్న మార్పులను స్వాగతిస్తూనే యువత సన్మార్గంలో నడవాలని పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. మండలంలోని మాకన్నపల్లి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన సూర్యోదయ యువజన సంఘం 28వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. యూటీఎఫ్ నాయకుడు బి.ఓంకార్ అధ్యక్షతన ‘సమాజం –నాడు నేడు’ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రముఖ జానపద పరిశోధకుడు, గిడుగు రామ్మూర్తి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు బద్రి కూర్మారావు, ప్రముఖ కవి బమ్మిడి సుబ్బారావు, విశ్రాంత ఉపాధ్యాయుడు ఎస్.వల్లభరావు ప్రసంగిస్తూ గత 40 ఏళ్లలో సమాజంలో అనేక రంగాల్లో మార్పులు సంభవించాయని వివరించారు. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్యం, వాతావరణం, ఆచార సాంప్రదాయాలు వంటి రంగాల్లో చాలా మార్పులు జరిగాయన్నారు. అయితే ఈ వచ్చిన మార్పులను స్వాగిస్తూనే సరైన మార్గంలో నడుచుకొని భావితరాలకు మంచి బాటలు వేయాలని కోరారు. అనంతరం జిల్లాస్థాయి డాన్స్ బేబీ డాన్స్ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో యువజన నాయకులు తెప్పల షణ్ముఖరావు, గేదెల దిలీప్, తెప్పల లోకనాథం, మల్లేన అశోక్, జుత్తు కిషోర్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వాహణపై శిక్షణ

ఇచ్ఛాపురం: ఈనెల 13వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పీవోలు, ఏపీవోలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) సుదర్శన్‌దొర పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో రెండు రోజులుగా శిక్షణ ఇస్తున్నారు. కార్యక్రమానికి హాజరైన 671 మందికి 12 మంది మాస్టర్ ట్రైనీలు అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహిస్తున్న సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించి, ఎటువంటి తప్పులకు తావులేకుండా సజావుగా పూర్తి చేయాలని సూచించారు.

అమ్మఒడి చల్లగా..!



బుధవారం శ్రీకాకుళంలోని హయాతినగరంలో ధర్మాన ప్రసాదరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా జగనన్న అమ్మఒడి పోస్టర్‌తో ఓ చిన్నారి



అమ్మఒడి పథకంతో ఆనందంగా చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

పేదల చదువుకు ఆసరాగా జగనన్న అమ్మఒడి పథకం

ఏటా విద్యార్థుల తల్లుల ఖాతాకు నిధులు జమ

జిల్లాలో 8,65,452 మంది లబ్ధిదారులకు రూ.1298.81 కోట్ల లబ్ధి

అభివృద్ధి పథం సంక్షేమ రథం

సంవత్సరం	లబ్ధిదారుల సంఖ్య	జమ చేసిన మొత్తం
2019-20	2,39,902 (38 మండలాలు)	రూ.359.85 కోట్లు
2020-21	2,39,692 (38 మండలాలలు)	రూ.359.54 కోట్లు
2021-22	1,95,358 (30 మండలాలు)	రూ.293.37 కోట్లు
2022-23	1,90,500 30 (మండలాలు)	రూ. 285.75 కోట్లు

కొత్తూరు:

చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే మహోన్నత ఆశయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి పథకానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేశారు. 2020 జనవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద పిల్లలు, డ్రాపౌట్స్ పాఠశాలల్లో చేరి చదువుల కల సాకారం చేసుకున్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం వర్తింపజేశారు. బడికి, కళాశాలలకు పిల్లలను పంపించిన తల్లుల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఏడాదికి రూ.15 వేలు చొప్పున జమ చేశారు. జిల్లాలో నాలుగు విడతల్లో 8,65,452 మంది పిల్లల తల్లుల ఖాతాలకు రూ.1298.81 కోట్లు జమ చేసి ఆసరాగా నిలిచారు. ఈ పథకం ద్వారా బడుల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగినట్లు ఉపాధ్యాయులు, అధికారులు చెబుతున్నారు.

చదువుకు సాయం..



నాకు ఇద్దరు పిల్లలు. మూడో తరగతి చదువుతున్న కుమార్తె నవ్యశ్రీకి అమ్మఒడి పథకం వర్తించడంతో చదువుకు అవసరమైన పుస్తకాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేస్తున్నాను.

– చింతాడ లక్ష్మి, విద్యార్థిని తల్లి, గులివిందలపేట, కొత్తూరు మండలం

భారం తప్పింది..



ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు చెల్లించే స్థోమత లేని వారికి జగనన్న అమ్మఒడి పథకం ఆసరాగా నిలుస్తోంది. నా చిన్నకుమారుడు గణ చంద్రశేఖర్‌నాయుడుకు పథకం వర్తించడంతో ఆర్థిక భారం తప్పింది.

– పి.వనతి, అమ్మఒడి లబ్ధిదారు, కొత్తూరు

ఆనందంగా ఉంది..



చదువులు భారంగా మారిన పరిస్థితిలో జగనన్న అమ్మఒడి పథకం నా పిల్లలకు వర్తించడం ఆనందంగా ఉంది. చదువుకు అవసరమైన వస్తువులు కొనడానికి, ఇతర అవసరాలకు ఈ సాయం పనికొస్తోంది.

– సేపాన నీలవేణి, అమ్మఒడి లబ్ధిదారు, కొత్తూరు

సీఎం జగన్ పాలనలో గ్రామ స్వరాజ్యం



ఎంజీపురంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

సోంపేట: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామ స్వరాజ్యం వచ్చిందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద అన్నారు. మండలంలోని ఎంజీపురం పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మరోసారి అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు పాలనలో పడిన ఇబ్బందులను ప్రజలు గుర్తు చేసుకోవాలని సూచించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దాదాపుగా అన్ని హామీలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, సర్పంచ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కుమ్మరిపాడు, శారదాపురం గ్రామాల్లో జెడ్పీటీసీ తడక యశోద ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, దుమ్ము ఢిల్లీరావు, బతకల సతీష్, కోదండరావు తదితరులు పాల్గొన్నారు.

‘పేరాడ తిలక్‌ను గెలిపించండి’



చైర్మన్ గిరిబాబును కలిసిన తిలక్ సోదరుడు రమేష్ తదితరులు

కాశీబుగ్గ: శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను గెలిపించాలని పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ నాయకులకు తిలక్ సోదరుడు పేరాడ రమేష్, ఆయన అనుచరులు బుధవారం కలిశారు. ముఖ్య నాయకులైన మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర కృష్ణారావు, ప్రభుత్వ విప్ శంకర్‌పండా, కౌన్సిలర్లు పప్పలప్రసాద్, బల్ల రేవతి, సనపల సింహాచలం, బెల్లాల శ్రీనివాసరావు, శిష్టు బృందావతి, దున్న నిర్మలతో పాటు నాయకులు గూన మన్మథరావు, శిష్టు గోపి, దున్న సత్యం, అంబటి ఆనందరావు, దామోదర్ బెహరా, తంగుడు కనకరాజు, పోతనపల్లి హరి, గుజ్జు జోగారావు, బడగల బాలయ్య, సిర్ల బుజ్జి, తమ్మినాన వైకుంఠరావు, అమలకుడియా సర్పంచ్ కొర్ల శిరీషామురళి, చీపురుపల్లి సర్పంచ్ ఎవ్వరి ఈశ్వరరావు, విశ్రాంత ఎంఈవో పైల కృష్ణ ప్రసాద్, కంచరాన బుజ్జి తదితరులను కలిశారు.

● గుడ్ మార్నింగ్ నెలవంక



పాన్‌షాప్ వద్ద స్థానికులకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

కవిటి: మండలంలోని నెలవంకలో బుధవారం ఉదయం ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ గుడ్ మార్నింగ్ నెలవంక కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి పల్లెనిద్ర చేసిన ఆమె వేకువజామున నిద్రలేచి, అక్కడే ఉదయం టీ తాగారు. అనంతరం గ్రామ వీధుల్లో కలియతిరిగారు. అక్కడి ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలను వివరించారు. పాన్‌షాప్‌ల వద్ద ఆగి ప్రజలతో చిట్‌చాట్ చేశారు. నవరత్నాలు ప్లస్ మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు సర్పంచ్ దుర్గాసి గౌతమిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్, బెందాళం జయప్రకాష్, దువ్వ కృష్ణారెడ్డి, కుమార్‌మోహన్‌రెడ్డి, కృష్ణ బిసాయి, లోహిదాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘గౌతు శిరీష వ్యాఖ్యలు అభ్యంతరకరం’



మాట్లాడుతున్న శిష్టు గోపి

కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని సూదికొండలో టీడీపీ అభ్యర్థి గౌతు శిరీష మాట్లాడుతూ తన కాళ్లు విరగ్గొడతానని వ్యాఖ్యానించడం అభ్యంతరకమని ఆ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి శిష్టు గోపీ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ.. తాను సంస్కారవంతమైన వ్యక్తినని, అక్రమాలు, భూకబ్జాలు, రౌడీయిజం చేయలేదని మండిపడ్డారు. అలా చేసినట్లు నిరూపిస్తే తాను టీడీపీ జెండా పట్టుకుంటానని, లేదంటే శిరీష రాజకీయాల నుంచి తప్పుకుంటారా అని ప్రశ్నించారు. తనపై చేసిన వ్యాఖ్యలపై ఆమె సూదికొండ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు కౌన్సిలర్ బృందావతి, బడగల బల్లయ్యనాయుడు, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.


‘కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి’



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

సోంపేట: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ పిలుపునిచ్చారు. పట్టణంలో బారువ మేజర్ పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే 10 రోజులు అత్యంత కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, వైస్ ఎంపీపీ గుఱ్రాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

‘భూసారం రక్షించుకోవాలి’



నవ ధాన్యాల కిట్లు అందజేస్తున్న సిబ్బంది

ఇచ్ఛాపురం రూరల్: భూసారాన్ని పరిరక్షించుకోవడం ప్రతి రైతు కర్తవ్యమని ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌చార్జి మద్దిలి చిట్టిబాబు అన్నారు. మండలంలోని పాయితారి పంచాయతీలో రైతులు, మహిళా సంఘాలకు నవ ధాన్యాల కిట్లు బుధవారం అందజేశారు. ప్రకృతి వ్యవసాయం, జీవామృతం ద్వారా రైతులు వ్యవసాయం చేయాలని సూచించారు. నవ ధాన్యాల్లో హార ధాన్యాలు, చిరు ధాన్యాలు, పప్పు దినుసులు, ఆకు కూరలు, తీగజాతి విత్తనాలు, విత్తన గుళికలు ఉంటాయన్నారు. ఎటువంటి కెమికల్స్ ఉపయోగించకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా జీవితం ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

● మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ● మండసలో ఎన్నికల ప్రచారం



మకరజోలలో స్థానికులతో మాట్లాడుతున్న డాక్టర్ సీదిరి అప్పలరాజు



వంతెన వద్ద ప్రజలతో నడుస్తున్న మంత్రి సీదిరి



మంత్రి సీదిరికి కుంకుమ బొట్టు పెడుతున్న మహిళలు

కాశీబుగ్గ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలంలో ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. గత ఐదేళ్లలో పలాస నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని తెలియజేశారు. ఇన్నేళ్లలో గౌతు కుటుంబం చేయని అభివృద్ధి పనులు, కేవలం ఐదేళ్లలోనే చేసి చూపించామని పేర్కొన్నారు. అనంతరం మకరజోల, అల్లిమెరక, గుడ్డిభద్ర, చిన్నసువర్ణపురం, నాతుపురం, సువర్ణపురం, పూజానగర్, చిన్నకేశుపురం, చిన్ననారాయణపురం, నారాయణపురం, మల్లెనవానిపేట, పెద్దకేశుపురం, జగన్నాథపురం, శ్రీరాంనగర్, తిమ్మల బిడిమి, బిడిమి, కొత్త బిడిమి, టి.గంగువాడ, రాంపురం గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలి



సోంపేట: సమావేశంలో మాట్లాడుతున్న పిరియా విజయ

● వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ

సోంపేట: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ కోరారు. పట్టణంలోని కళాసీ సంఘ భవనంలో శ్రీలోకనాథేశ్వర కళాసీ సంఘ సభ్యులతో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేసి, వారి ఆర్థికాభివృద్ధికి అడుగులు వేశారని తెలిపారు. పేదల కోసం నిరంతరం ఆలోచించే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలని సిబ్బందిని, వైద్యులను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, ఎంపీటీసీ పొడుగు కామేష్, తోట ఢిల్లీరావు, జక్కం రమేష్, సంగారు గోవిందు, కళాసీ సంఘ ప్రతినిధులు రెల్ల లోకనాథం, పాందూరు తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఇచ్ఛాపురం: ప్రజా సమస్యల పరిష్కారమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని పిరియా విజయ అన్నారు. పురపాలక సంఘం పరిధి బెల్లుపడ కాలనీలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, మాజీ డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్లా సుగుణ, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన ఢిల్లి, వార్డు కౌన్సిలర్లు గువ్వాడ ప్రదీప్, ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, బి.జగన్, పి.తేజేశ్వరరావు, నీలాపు లక్ష్మి, సీహెచ్ జగన్నాయకులు, తాడి ఆదిరెడ్డి, పార్టీ నేతలు పిలక సంతు, చాట్ల తులసీదాస్, పిలక విజయ్‌భాస్కర్, సీహెచ్ తిరుపతి, నీలాపు ఢిల్లి, కాళ్ల సత్యం, బి.త్రినాథ్, సల్లా దేవరాజు, టెంక లోకేష్, గాంధీ, ఆశి శ్రీను, ఎండీ షఫీ, కిరణ్‌బెహర తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆరో వార్డులో కౌన్సిలర్ పరపటి మంజులతా ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పరపటి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా వైఎస్‌జగన్

కవిటి: రాష్ట్రంలో ఐదేళ్ల పాలనలో పేదల సంక్షేమానికి చిరునామాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని పిరియా విజయ అన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి గొర్లెపాడు పంచాయతీ పరిధిలోని గ్రామాలు, కొజ్జిరియా సచివాలయం పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నవరత్నాల పథకాలతో ఏవిధంగా మేలు జరిగిందో వివరించారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్ర యాదవ్, దేవరాజు సాహు, వై.సీలయ్య, మామిడి తులసయ్య, నర్తు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్ కపాసుకుద్దిలో పల్లెనిద్ర



పల్లెనిద్రలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

కవిటి: మండలంలోని సీహెచ్ కపాసుకుద్ది గ్రామంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ముందుగా గ్రామంలోని వీధుల్లో కలియతిరిగారు. వేట నిషేధ భృతి రూ.10,000 చెల్లించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ మరణించిన మత్స్యకారులకు రూ.10 లక్షల బీమా పరిధిని పెంపుదల చేయడం జగనన్న ప్రభుత్వంలోనే జరిగిందని తెలియజేశారు. అక్కడే రాత్రి అల్పాహారం తీసుకొని నిద్రించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కె.దమయంతి, కె.భీమసేన్, జల్లు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

‘జగనన్నను మళ్లీ సీఎంను చేద్దాం’



జగన్నాథపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపించిన జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని ఎంపీపీ బోర పుష్ప పిలుపునిచ్చారు. మండలంలోని జగన్నాథపురంలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా పథకాలను అందిస్తూ, ప్రతీ ఇంటికీ మేలు చేసిన జగనన్నను మరోమారు ఎన్నుకుందామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్ర యాదవ్, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఆశి మంధాకిని, పిట్ట హేమలత, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ కుమార్తె పిరియా జాగృతి, ఆశి పురుషోత్తమరెడ్డి, మద్ది హిమశైలజారెడ్డి, సల్ల దేవరాజు, బదకల మోహన్‌దాస్, తిప్పన నాగరాజు, బోరుబద్ర పాపయ్య, కొంతాల కనకయ్యలు పాల్గొన్నారు.